# కవిత

రచన :
జి. సుజాత.

'బావా! నీ ఎదుటే నిన్ను పొగడకూడదు, కాని నీ పాట భలే ఉంది. మొత్తానికి చిత్తుగా ఓడించేశావు' అంది కవిత సాగరుని పొగరుని ఛాలెంజి చేస్తూ పైపైకి ఎగురుతూన్న తన ముంగురులను సరిచేసుకుంటూ.

'ఆ! ఆ! అట్లాగా కవితా, నువ్వు మొఖముకు ఏ భావములో పెట్టినా ఒక్కొక్క ప్రత్యేక అందము గోచరిస్తుందందుకని. స్టేట్స్‌కి వెళ్ళినా నేనే విధంగానూ నీ అలవాట్లను గుర్తించలేదంటే అదెంతమాత్రమూ నా మనో నిబ్బరము కాదు. నువ్వూ, నీ అందము నీ...నీలి... తియ్యని మాటలు' అన్నాడు శేఖర్.

"చాల్లే ఊరుకో, అంత ప్రేమించినవాడివైతే ఎందుకేడిపించావేమిటి?" అంది బుంగమూతితో కవిత.

"ఓహ్, అసలు ఆ పని ఎందుకు చేశానో తెలుసా? మొట్టమొదట నీ నోటిమీదుగా మన పెళ్ళి అని చెప్పించాలి. రెండేళ్ళది అయిదేళ్ళ తరువాత కలుసుకున్నాము కదా కనీసము నీ గొంతైనా గుర్తు పట్టగలవేమోనని" అంటూ తన తలని కవిత తలకు మెత్తగా డీకొట్టాడు.

♦ ♦ ♦

కవిత కాలేజీలో బి.ఏ. లిటరేచర్ చదువుతూంది. పేరుకు తగ్గట్టే ఆమె చదువులో మంచి దిట్ట. కాలేజీలో సామాన్యంగా ప్రైజ్‌లన్నీ ఆమె వశమయ్యేది. ఇన్ని మంచి లక్షణాలున్నా కొన్ని చెడ్డగుణాలు కూడా లేక పోలేదు ఆమెలో. అవి ఒకటి ఎప్పుడూ ప్రక్కన పది మంది ఫ్రెండ్సైనా ఉండాలి. ఎవరైనా మగపిల్లడు ఒంటరిగా కనపడితే చాలు, అతని పని పట్టేస్తుంది. అటువంటి కవితకు ఒకానొకనాడు ఎదురైంది అగ్నిపరీక్ష.

ఆనాడు కాలేజీ అయినతరువాత పాపము ఒక్కర్తె బయల్దేరవలసి వచ్చింది. తన ఫ్రెండ్సందరూ ఏవో ఇంటర్ కాలేజియట్ మ్యాచెస్ చూడటానికి వెళ్ళిపోయారు.

ఆడది అందులో అందమైన ఆడది ఒంటరిగా కనపడితే ఊరుకోదుగా మన వానరమూక. కవిత కెంతో [illegible] పట్టలేదు, మన పురుష పుంగవ సంఘము తనను [illegible] చేస్తుందని. కానీ తన కేమి తెలుసు? ఇదంతా తన బావ శేఖర్ వేసిన ఎత్తు అని. అతను వస్తాడనే ఈ రోజు గెస్టు వదలిపెట్టి తొందరగా యింటికి వెళ్తోంది.

ఛీ, ఛీ, ఈ రోజు బావ అయిదు సంవత్సరాల తరువాత యింటికి వచ్చే రోజు తను వు పెట్టుంటే, ఏం పోయుండేదో? ఏమో, సమయానికి ఆలోచనలు తట్టి చావవు. ఇప్పుడనుకుని ఏం ప్రయోజనము? అని ఆలోచిస్తూ నడుస్తూంటే మగపురుషుల ఛీంకారాలు వినపడసాగినవి.

"ఏం అదృష్టము బ్రదర్ నీది. ఈ వేళ యింటికి ఒంటరిగా వెళ్తోంది. అమ్మాయిని చూడగానే ఐస్ అయిపోయాము. మా అందరితరఫున నిన్ను పంపిస్తున్నాము. 'విష్ యు ది బెస్ట్ ఆఫ్ లక్' అన్నాడు ఒక విద్యార్థి కాకరాల పోజులో.

సరే రోట్లో తల దూర్చిన తరువాత రోకటి పోటుకి వెరవటమెందుకు అమ్మాయి తనను సర్ది చెప్పుకుని వేగము హెచ్చించింది కవిత. త్వరలోనే ఆ సంఘము తరపున రంగములోకి దూకిన హీరో బూట్లు టక్ టక్ విని తన గుండె టిక్ టిక్ కొంచెము ఎక్కువైంది. ఒంటరిగా వెళ్ళే అమ్మాయిలని వెక్కిరించినపుడు అనిపించలేదా ఇదంతా? అని ఎవరో వెక్కిరించినట్లనిపించింది.

"ఏమండీ . . . ఏమండీ..." అతను తడబడుతూ అన్నాడు.

"ఏమీ లేదండీ" తలతిక్క సమాధానాలివ్వటములో దిట్టఅయిన కవిత టకీమని చెప్పింది.

"అహా, అది కాదండీ!" అన్నాడు అతను తనను తను సరిచేసుకుంటూ.

"ఏదీ కాదండీ!"

"అ...అదండీ."

"అరే! ఏదండీ?" తల దించుకునే గర్జించింది కవిత.

"ఆ! సరే, అది వదిలెయ్యండి. ఆ వాక్యము అసలు తప్పండీ. అర్థము లేనిది, అసలు విషయ మేమిటంటే మీరు చాలా అందంగా ఉంటారండీ."

"అబ్బ, ఇంత అవస్థ ఇది చెప్పడానికా. అయినా మీరు చెప్పాల్సిన అవసరమేమిటండీ? మా యింట్లో అద్దము లేదనుకున్నారా?" అయినా సరే ఏదో చెప్పారు కాబట్టి మీకు నా కృతజ్ఞతలు."

"కాదండీ, ఊరికినే ఎందుకు చెప్తానండీ. నేను మి...మ్మల్ని ప్రే...మిస్తున్నానండీ."

"హ...హా..హ ఎందుకనో? మరెవరూ దొరకలేదా?" అంది కాలేజీ బ్యూటీ దర్పము ఒలికిస్తూ.

"అహా, అది కాదండీ. అయినా కొందరికి కొందరిపైన ప్రేమ ద్వేషాలు ఎందుకు పుడతాయో చెప్పలేము కదండీ?"

"అబ్బ ఇదెక్కడి మొండిఘటము. ఒక్కసారి తలెత్తి నేను నిన్ను ప్రేమించను అని ఖరారుగా చెప్పేస్తానో. ఛీ, వద్దులే పాపము మంచి పిల్లకులాగున్నాడు. అయినా ఇల్లు ఎలాగో దగ్గరకొచ్చేసింది. ఆ కొంచెముసేపు కూడా టైమ్ పాసవుతుంది లెమ్మని.

'సారీ! నాకు సైకాలజీలో ప్రవేశము లేదండీ"

"రక్షించారు. లేకంటే ఆ ప్రైజ్ కూడా మీరే కొట్టేసుందేవారు."

"అరరే, ఇంత ఇన్‌ఫర్మేషన్ ఎట్లా సంపాదించాడో తనను గురించి. ఈ ప్రైజ్‌లన్నీ తనకే వచ్చినట్లు ఇతనికెట్లా తెలుసు? ఇప్పుడు తడుతోంది, ఈ గొంతు తనకెక్కడో సుపరిచితమయిందేనని.

"కొంపతీసి మీరు ఏమన్నా డిటెక్టివా అండీ?"

"అహాహా, ఆ భయమేమి అక్కర్లేదండీ మీకు. మీ మీద యింటరెస్టుండబట్టి మీ గురించి అంతా తెలుసుకున్నాను. ఏమండీ మీ..మీరు నన్ను ప్రే..మిం..చగలరండీ?"

"ఐ హేట్ యూ", అని చెప్పుదామా? వద్దులే పాపము. మెత్తగా చెప్దాము అనుకుని.

"ఏమండీ, నేనైతే ప్రేమించగలను. కానీ మా అమ్మా నాన్నా నేను కాలేజీలో చేరేముందు ఇటువంటి పిచ్చిపిచ్చి వేషాలు ఎప్పుడూ వేయనని ప్రామిసరీ నోటు రాయించుకున్నారండీ!"

"అహా! అవన్నీ నేను చూసుకుంటానండీ! మా పేరెంట్స్‌ని తీసుకొచ్చి మాట్లాడిస్తాను. ఊరికే ముందు మీ అభిప్రాయము తెలుసుకుందామని" అన్నాడు హీరోయిన్ ఫోజులో,

"అబ్బ ఈ రోజు ఫ్రెండ్స్ లేరనుకున్నానుగానీ ఇతను నాకు భలే కంపెనీ యిచ్చాడు" అనుకుంటూ తొందరగా పంపివేయాలనే ఉద్దేశముతో,

"చూడండి! మా యింటివరకు నన్ను పంపించినందుకు చాలా థ్యాంక్స్ యిక మీ ప్రశ్నకు ఐమీన్ మీ ప్రేమకి ఇంతవరకు జవాబు చెప్పనందుకు క్షమించాలి. నా పెళ్ళి వచ్చే నెల 13 న నిర్ణయమైంది. మా బావతో మా బావ శేఖర్ ఫారిన్ రిటర్న్డ్ డాక్టర్." అని అతన్ని చూడటానికి తిరిగేంతలోపల ఫర్లాంగు దూరములో లీలగా కనిపించాడు సైకిల్ మీద.

విజయగర్వంతో తల ఎగరేసింది కవిత. కానీ ఒకసారి అతని ముఖం చూసుండాల్సింది. అంటూ చిరునవ్వుతో ఇంట్లోకి ప్రవేశించింది.

"అమ్మా! కాఫీ అంటూ ఒక కేక వేసి బాత్‌రూంలోకి పోయింది కవిత. బావ వచ్చిన జాడేమీ కనపడలేదే అనుకుంటూ." బయటికి వచ్చేటప్పటికి రెండు ప్లేట్లలో టిఫిన్ సర్ది వుంది. అరె బావ ఎప్పుడో వచ్చేకాదే అనుకుంటూ పుస్తకము ముందేసుకూర్చొంది.

"తినవే పెట్టేవాకా ఒకటే గొడవ. పెట్టిలే నీ వెమో ముట్టవు." అని మెత్తమెత్తగా తిడుతూ తనే తినిపించసాగింది కృష్ణమ్మగారు.

అప్పుడే అడుగుపెట్టిన శేఖర్ ఈ దృశ్యం చూసి "అబ్బో! పాపా ఎన్నేళ్ళయిటి నీకు."

"అరెరె బావా ఎప్పుడొచ్చావు. హుఁ రాగానే తిరుగుళ్ళు ప్రారంభించావా? అది సరేకాని అమెరికా వెళ్ళొచ్చావు. అంత మాత్రము తెలీదా. ఆడవాళ్ళ వయస్సు అడగకూడదని." అడిగావు కాబట్టి విను. నాకు రెండేళ్ళు అంటూ చిన్న పిల్లలా అంది కవిత.

"అత్తయ్యా మీరిట్లా అలవాటు చేస్తే ఆ కట్టుకునే వాడెవడో చస్తాడు."

"అబ్బ!ఏమి సానుభూతి, ఏమి జాలి" అంది కవిత తన లిటరేచర్ని ప్రదర్శిస్తూ.

"జాలి ఏం కాదు, ఆ కట్టుకునేవాడ్ని నేను కనుక."

"అరె బావగొంతు అచ్చము ఆ రోమియోగొంతులాగే వుందే! కొంపతీసి...ఛ...అదెట్లా అనుకొంటూ.

"నిన్నెవడూ కట్టుకోమనలేదు!" అంది తల ఎగరేస్తూ.

"ఏమిటమ్మా మరీను, ఎంత కాపైతే మాత్రము నోటికొచ్చినట్లు వాగెయడమేనా?" అంటూ మందలించి వెళ్ళిపోయింది కృష్ణమ్మగారు.

"కవితా - అబద్దాలాడితే ఆడపిల్లలు పుడతారు జాగ్రత్త!"

స్థాపితం: 1960 ఫోన్: 21098

బనియన్ల తయారింపులో మా ప్రత్యేక తయారింపులు:

※ గాయత్రి ఫైన్—సరైన కొలత.
※ విస్పా ఫైన్—సరైన కొలత.
※ T. N. H స్పెషల్—సరైన కొలత.
※ హాంగ్ కాంగ్—(రీసైజు)
※ నైలాన్ బనియన్లు (రీసైజు)

—తయారించువారు—

THE NANJAPPA HOSIERIES : : TIRUPUR - 638602.

T.N.H TRADE MARK

"కాకేం ఆడానుగనుక? అయినా పుట్టనీ. నాకు ఆడపిల్లలంటేనే ఇష్టము!"

"హు...మొండి, నన్ను పెళ్ళి చేసుకోనని ఇప్పుడన్నావా? లేదా?"

"ఆఁ అన్నాను. చేసుకుంటానని ఎప్పుడన్నా అన్నానా?" అంది కవిత చిలిపిగా!

"అన్నావు ఇందాక!"

"ఏయ్, అసలు ఏంటింత డ్రైగా మాట్లాడుతున్నావు. అంతా బోరింగ్ గా."

"అత్తయ్యా, మా పెళ్ళి వచ్చే నెల 13న నిశ్చయమైందిట గా! ఇందాక కవిత చెప్పిందిలే.

"ఏయ్, జాగ్రత్త! అమ్మో నేనేమి చెప్పలేదు. సంభాషణ అంతా నువ్వింటూనే వున్నావుగా" అంటూండగా తన ఫ్రెండ్ స్వర్ణ ప్రవేశించింది.

"హాఁ స్వర్ణా! రావే. ఈయన పని పడదాము, ఎన్ని అబద్ధాలాడుతున్నారో చూడు."

"అబద్ధాలు కాదు కవ్వీ ఆ మాట నువ్వన్నావు ఇందాక. ఇందాక సైకిల్ మీద నీ వెంబడి పడ్డాడే అతను మీ బావే" అంటూ పకపకా నవ్వేసింది.

"ఆ..." ఘర్జించింది కవిత ఉక్రోషంతో.

"వస్తా విను. మీ బావ ప్లేను దిగంగానే ఇంటినుంచి డైరెక్ట్ గా కాలేజీకి వచ్చేశాడు. సరే నేను కలిశాను. నిన్ను కొంచెం ఏడిపిద్దామనుకున్నాము. అంతే! ఇంకేమి లేదమ్మాయి."

"ఛీ! ఛీ! పొండి. మరి యింత యిదిగానా" అంటూ తన గదిలోకి వెళ్ళిపోయింది ఓటమి అంటే ఏమిటో ఇంతవరకు ఎరుగని కవిత.

"కవితా...కవితా! తొందరగా తయారవు. బీచికి వెళదాము."

"హుఁ! మళ్ళీ వచ్చావా మహానుభావా. అసలు నువ్వు నాతో మాట్లాడనే వొద్దు."

వెంటనే శేఖర్ వచ్చి చేయి పట్టుకుని "ముక్కుమీద కోపము నీ ముఖానికే అందము" అంటూ పాడటం ప్రారంభించాడు.

"ఛా! వదులు. సిగ్గులేదు. ఎవరన్నా చూస్తారని."

"చూస్తే ఏమంటారు. మంచి జంట అంటారు కాబోయే భార్యాభర్తలంటారు. అయినా చూసేవారు మన గురించి తెలిసిన వాళ్ళేగా. అయినా ఎవరూ చూడకపోతే పర్వాలేదు."

ఆ మాటతో కవిత కోపమంతా పటాపంచలై పోయింది. పకపకా నవ్వేసింది. రెండు నిమిషాల్లో తయారయి వచ్చి కార్లో కూర్చుంది శేఖర్ ప్రక్కన.

* * *

ఇవన్నీ గుర్తువచ్చి ముసిముసి నవ్వులు నవ్వుకుంటోన్న కవితను చూసి శేఖర్!

"ముసిముసి నవ్వులు నీ ముఖానికే అందము" అంటూ పాడటము ప్రారంభించాడు!

"ఏయ్" అంటూ అతని మీదకి వంగింది కవిత.

"కవితా" అంటూ ఆమెను తన హృదయానికి గాఢంగా హత్తుకున్నాడు శేఖర్.

తొంగితొంగి చూస్తున్న చంద్రుణ్ణి మబ్బులు తమ ఒళ్ళో దాచుకున్నాయి.